
కంకాళలోయ
(కాళికాలయం 2వ భాగం)
MB
మధుబాబు

# కంకాళలోయ

( సస్పెన్స్, మిస్టరీథ్రిల్లర్)

కాళికాలయం

( రెండవ భాగం)

రచన:

**మధుబాబు**

మధుబాబు పబ్లికేషన్స్

మాచవరం,

విజయవాడ-520 004

*KANKALALOYA*

*PART-2*

*By*

*MADHU BAABU*

*(C) M.B. Publications*

*ద్వితీయ ముద్రణ: 2008*

*ఇందులోని పాత్రలు, ప్రదేశాలు, సన్నివేశాలు, సంఘటనలు కేవలం కల్పితాలు. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినవి కావు.*

# కంకాళలోయ

(రెండవభాగం)

**తీ**వ్రమైన ఆలోచనల్లో మునిగిపోయింది మంజుల. చిన్నతనం నుంచీ అతి గారాబంగా పెరిగిన రాకుమారికి ఎంతటి పట్టుదల వున్నదో ఆమెకు బాగా తెలుసు. తాను అనుకున్న పని సానుకూల పడకపోతే, ఆమె ఎంతటికైనా తెగిస్తుందని కూడా తెలుసు....

"ఆలోచించినందువల్ల ప్రయోజనం ఇసుమంతైనా వుండదు.... రాకుమారి అభీష్టాన్ని నెరవేర్చటం మన కర్తవ్యం..." అంటూ అంతవరకూ ఒక ప్రక్కగా నిలుచునివున్న మరో నెచ్చెలి జలజాక్షి తన ముందుకు రావడంతో, ఆలోచనల నుండి తేరుకున్నది మంజుల.

"చీకటి చెరసాలలో ప్రవేశించిన వారికి, మరణించిన తర్వాతనే విముక్తి లభిస్తుందని అందరూ అంటారు. ఇప్పుడు ఏంచేయాలో నువ్వే చెప్పు" అంటూ ఆమె అభిప్రాయాన్ని తెలుసుకోగోరింది.

"కాసుల మోత వినిపిస్తే ప్రస్తుతం మన రాజ్యంలో కాని పనేదీ వుండదు. చీకటి చెరసాలను కావలికాచే వారికి బంగారు నాణేలను బహూకరిద్దాం... కాగలకార్యం ఏదో వారిచేతనే పూర్తి చేయిద్దాం" లోగొంతుకతో తాము చేయవలసిన పనిని చెప్పింది జలజాక్షి.

గుండెల మీదినించి కొండంత బరువు దిగిపోయినట్లు తేలికగా నిట్టూరుస్తూ, అక్కడికి దగ్గర్లోవున్న ఒక మందిరంలోకి వెళ్ళి రెండు నాణేల మూటలను తీసుకువచ్చింది మంజుల.

మేలి ముసుగులను సవరించుకుని, అంతఃపురం నుండి వెలుపలికి వచ్చారు వారిద్దరూ...

తమను ఎవరూ గుర్తుపట్టకుండా చిన్న చిన్న వీధుల్లో అడుగులేస్తూ చీకటి చెరసాల దగ్గిరికి పోయారు.

* * * * *

“. . . అరిచి కేకలు పెడితే పరిగెత్తుకుంటూ వచ్చి నీ మొర ఆలకిస్తామని నువ్వు అనుకుంటున్నావా? తలుపుల్ని గట్టిగా తడితే నీకు ఇక్కడి నుండి విముక్తి లభిస్తుందని

ఆశపడుతున్నావా? ” కోరగా ప్రశ్నిస్తూ తలుపులు తెరిచిన రాజభటుడి ముఖంలోకి సూటిగా చూస్తూ చిరునవ్వు నవ్వాడు బలదేవుడు.

“మీరు మా అరుపుల్ని ఆలకించటం ఎప్పుడు జరుగుతుందో నాకు బాగా తెలుసు. మీ పూర్వపు మహారాజు హరివర్మ కీర్తిశేషుడైనాడు... ఆయన శరీరానికి, ఆయన స్నేహితుడి శరీరానికి అంత్యక్రియలు ఏర్పాటు చేయండి ఆలసించవద్దు...” అంటూ లోనికి చేతులు చూపాడు. అయితే అతను వూహించినట్లు లోపలికి రాలేదా భటుడు.

గిరుక్కున వెనుతిరిగి వెలుపలికి పరుగుతీశాడు.

భూగృహంలో నెలకొనివున్న చీకటి చెరసాలకు సంకీర రాజ్యపు సర్వసైన్యాధిపతి ప్రచండుడే సర్వాధికారి. అతని అదుపాజ్ఞలలోనే మెసలుతూ వుంటారు అక్కడి భటులు అందరూ. రాజకుమారి మందారవల్లి అదివసించిన మదకరీంద్రాన్ని మట్టుబెట్టటానికి మూలకారకులైన యువకులు ఏం చేస్తున్నారో తెలుసుకోవటానికి అక్కడికి వచ్చి వున్నాడు అతను.

“ఆ మదకరీంద్రాన్ని మేమే హతమార్చాలని, ఆ పని చేయటం ద్వారా రాజకుమారి అభిమానాన్ని చూరగొనాలని ఆశపడ్డాను. పిలువని పేరంటానికి వచ్చినట్లు తల వంచుకుని ఆ చెరసాలకు రాకుండా, దారి మధ్యలో వీరాధివీరుల మాదిరి ప్రవర్తించి నా ఆశలమీద నీళ్ళు చల్లారు వాళ్ళు” అంటూ అక్కడవున్న భటుల దగ్గిర తన అక్కసును వెళ్ళబోసుకుంటున్నాడు.

అతని మంచితనాన్ని సంపాదించి, ఆ చీకటి చెరసాలకు కావలికాచే బాధ్యతల నుంచి తప్పుకోవాలని, అధిక రాబడి వుండే ఇతర

ప్రదేశాల్లో పనిచేయటానికి వెళ్ళాలని కోరికకల భటులందరూ అతని మాటలకు సానుభూతిగా తలలు వూపారు.

“చిమ్మ చీకటితో నిండివుండే ఆఖరి మందిరంలోకి నెట్టినా, ఆ యువకుల గర్వం అణిగిపోలేదు ప్రభూ... వారి పొగరు ఇసుమంతైనా దిగలేదు... చిత్రహింసలు మొదలుపెట్టమని సెలవా?” అని అడిగారు వినయంగా.

“కనులు పొడిచినా ఏమీ కనిపించని చిమ్మచీకటిలో మరికొద్ది రోజులు వుంటే వారి అహం అణగారి పోతుంది. కాని వారిని అలా

వుంచటానికి వీలులేదు. అమావాస్య రోజున నగరద్వారాల దగ్గిర వదిలిపెట్టమని మహారాజుల ఆజ్ఞ'' సాలోచనగా అంటూ అక్కడ వున్న ఒక ఉన్నతాసనం మీద కూర్చునాడు ప్రచండుడు.

వెంటనే చక్కటి రజిత పాత్రలో చవులూరించే మధువును నింపి అతని చేతికి అందించాడు ఒక భటుడు. అదే సమయంలో భూగృహద్వారంలోనుంచి వెలుపలికి వచ్చాడు బలదేవుడితో మాట్లాడిన భటుడు. సర్వసైన్యాధిపతుల వారే అక్కడిక విచ్చేసి వుండటాన్ని గమనించి, వేగంగా అతని సమీపంలోకి వెళ్ళాడు.

“ముసలి మహారాజు అతని ఆంతరంగికుడైన కోదండుడితో సహా ప్రాణాలు వదిలాడు ప్రభూ...” అని అతనికి మనవి చేసుకున్నాడు.

పెదవుల దగ్గిర పెట్టుకున్న మధుపాత్రను క్రిందికి దించుతూ, కోపంగా చూశాడు ప్రచండుడు.

“ఈ విషయాన్ని చెప్పటం కోసం నువ్వు పనిగట్టుకుని భూగృహంలో నుంచి బయటికి రావాలా? ఇంతకు ముందు మరణించిన వారందరినీ ఏం చేశారో, వారిని కూడా అదే

చేయమని మీ దళపతికి చెప్పు, వెళ్ళు...’’ అంటూ కసురుకున్నాడు.

హరివర్మ మహారాజు మరణించిన వార్త విని అతను సానుభూతి సూచకంగా ఒక్క నిట్టూర్పు కూడా విడువకపోగా, సాటి భటులందరి ముందు తనను చులకన చేసి మాట్లాడటంతో, ఉక్రోషం ముంచుకువచ్చింది ఆ వార్తను తీసుకువచ్చిన భటుడుకి.

‘‘చిత్తం ప్రభూ... మీ ఆజ్ఞలను మా దళపతికి వెంటనే తెలియచేస్తాను ప్రభూ...’’ అని వినయాతి వినయంగా చెప్పి, మెల్లిగా వెనక్కి జరిగాడు.

కిందికి దించిన మధుపాత్రను తిరిగి పెదవులకు ఆనించుకున్నాడు ప్రచండుడు. తన చుట్టూ నిలువబడిన విధేయులతో ఏవేవో విషయాలని ముచ్చటించటంలో మునిగి పోయడు.

అతనితో చెప్పినట్లు వెంటనే భూగృహంలోకి పోలేదు బలదేవుడితో మాట్లాడిన భటుడు... తనను ప్రచండులవారు గమనించటం లేదని నిశ్చయం అయిన వెంటనే ఆ మందిరం వెలుపలికి వెళ్ళిపోయాడు.

***End of Preview.***

***Rest of the book can be read @***

***http://kinige.com/kbook.php?id=173***